జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. విధి నిర్వహణలో మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు వారి విద్యార్హతలను బట్టి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. బుధవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public hereby inform that my client, **Sri Nallapu Ramaiah,** S/o. Late N.Veeraiah Aged about: 79 Yrs, Occ: Retired Employee, R/o. H.No. 2-109, Ibrahimpatnam (PO) Krishna District Andhra Pradesh. Adhaar Card No. **9581 5774 7722**, on dt. **22-12-2023**, evening about at 6:00 pm, my client while travelling from **Khairatabad** to **Panjagutta** (Panja gutta Police Station Limits) by auto, he was forgot to take is one of the bag (Blue in Colour) from auto while leaving, The Documents were in the name of **Vempati Venkata Nageshwara Brahmam,** S/o. Late V. Krishna Brahmam and **Nallapu Ramaiah,** S/o.Late N.Veeraiah Vide Deed of Sale deed No. **1514 of 2004**, Regd at SRO SR Nagar. The said Original documents were lost while travelling and inspite of his efforts but he could not trace out the same. My client lodged complaint in concerned Police station in this regard. If anyone found or seen Documents, please handover or inform to the below mentioned address.

M/s K.S.L.SHIVA PRASAD
V.V.N.SWAMY
ADVOCATES
Office at: Flat No102,
JAI CHAITANYA HEIGHTS,
SaibabaColony, Kukatpally,
Hyderabad-500072. TS.
Mobile No: 8328521751.
Swamyadvocate8824@gmail.com

చోరీలకు పాల్పడుతున్న నేరస్తుడి అరెస్టు

కుత్బుల్లాపూర్, జనవరి 24: తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్న దొంగను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు వివరాలను బుధవారం పేట్ బషీరాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ ఎస్.వెంకట్‌రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ జి.ప్రశాంత్, డీఐ రాజు వెల్లడించారు. ఈ నెల 21న కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్-2 కాలనీకి చెందిన శ్రీనివాస్ తన ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా.. ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంటిలోకి వెళ్లి చూడగా.. బీరువా, లాకర్లు తెరిచి ఉన్నాయి. ఇటీవల చీటి డబ్బులు రావడంతో దాదాపు రూ.10 లక్షల నగదుతో పాటు కొంత బంగారాన్ని బీరువాలో దాచిపెట్టగా.. అందులో నుంచి సుమారు రూ.7.50 లక్షల నగదు చోరీకి గురైందంటూ బాధితుడు పోలీసులకు సమాచారమిచ్చాడు. సమాచారం తెలుసుకున్న పేట్ బషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ జి.ప్రశాంత్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజు రంగంలోకి దిగారు. కేసును చాకచక్యంగా ఛేదించారు. బీరువాపై ఉన్న వేలి ముద్రల ఆధారంగా నేరస్తుడు పట్టుబడ్డాడు. మహారాష్ట్రకు చెందిన మహ్మద్ ఓమర్ (56) ఎలక్ట్రిషియన్. పనులతో సరిపడు డబ్బు రాక పోవడంతో దొంగతనాలు మొదలు పెట్టాడు. ఇటీవల 13 చోరీ కేసుల్లో జైలుకు వెళ్లిన ఓమర్ బెయిల్‌పై విడుదలయ్యాడు. తాజాగా పేట్‌బషీరాబాద్ పరిధిలో జరిగిన చోరీ కేసులో మరోసారి పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి రూ.6,97,500 స్వాధీనం చేసుకున్నారు.

భవనం పైనుంచి దూకి..

శేరిలింగంపల్లి, జనవరి 24 : పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన 8వ తరగతి విద్యార్థిని తాముంటున్న భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన వాసిరెడ్డి సురేంద్రరెడ్డి తన కుటుంబంతో కలిసి నగరానికి వచ్చి.. మణికొండ పంచవటి కాలనీ హ్యాంగింగ్ గార్డెన్స్ ఎస్ఎంఎస్ ఇన్‌ఫ్రా ఫ్లాట్ నంబర్ 301లో ఉంటున్నారు. సురేంద్రరెడ్డి కుమార్తె మనస్వి (13) నెక్నాంపూర్‌లో ఉన్న బ్లూమ్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నది. ఇటీవల స్కూల్‌లో నిర్వహించిన పరీక్షల్లో మనస్వికి తక్కువ మార్కులు రావడంతో తల్లి మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మనస్వి ఇంట్లో అందరూ నిద్రపోయిన అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బయటకు వచ్చి మూడో అంతస్తు పైనుంచి కిందకు దూకింది. అలికిడితో నిద్రలోంచి మేలుకున్న తల్లిదండ్రులు తీవ్ర గాయాలతో భవనం కింద పడి ఉన్న మనస్వినిని చూసి.. దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించి, కేసు దర్యాప్తు చేపట్టారు.

ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు, డీసీపీ పద్మజ

ఉప్పల్ మ్యాచ్‌కు..
పోలీసుల పటిష్ట బందోబస్తు

క్రీడాస్ఫూర్తిని చాటుతూ, నగర ఔన్నత్యాన్ని పెంచుదాం..

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నేడు భారత్ - ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ ప్రారంభం

ఉప్పల్, జనవరి 24 : ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం నుంచి భారత్- ఇంగ్లాండ్ జట్ల మధ్య టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ట్రాఫిక్ డీసీపీ కె.మనోహర్ వివరాలను వెల్లడించారు. స్టేడియంలో జరిగే మ్యాచ్ కోసం 1500 మంది సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేశామని, తగిన సూచనలు కూడా చేస్తున్నామని తెలిపారు. బార్‌కోడ్ ట్యాంపరింగ్, బ్లాక్ టికెట్లు, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మ్యాచ్ భద్రత కోసం 360 కెమెరాలతో నిఘా ఉంటుందన్నారు. నిత్యం పర్యవేక్షణ చేస్తూ, సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. అనుమతిలేని వస్తువులను స్టేడియంలోకి తీసుకురావద్దని సూచించారు. మ్యాచ్‌కి మూడు గంటల నుంచే స్టేడియంలోకి అనుమతి ఇస్తామన్నారు. ఉదయం 9.30 గంటలకే మ్యాచ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. క్రమశిక్షణను పాటిస్తూ, దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా హైదరాబాద్ నగర క్రీడా అభిమానులు సహకరించాలన్నారు. ఎవరికి కేటాయించిన గేట్ల నుంచి వారే వెళ్లాలని తెలిపారు. 39,600 మంది వీక్షించేందుకు వీలుగా స్టేడియంలో ఏర్పాట్లు ఉన్నాయని, ప్రేక్షకులు సహకరించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు అనుమతి ఇచ్చామని, అందరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు చంద్రశేఖర్, శ్రీనివాస్‌రావు, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీటికి అనుమతి లేదు..

స్టేడియంలోకి ల్యాప్‌టాప్స్, కెమెరాలు, మ్యాచ్‌బాక్సు, బైనక్యూలర్స్, బాటిల్స్, బ్యాగులు, బ్యానర్లు, సిగరెట్లు, లైటర్స్, హెల్మెట్లు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పవర్ బ్యాంక్స్, అవుట్‌సైడ్ ఫుడ్స్, తదితర వస్తువులకు అనుమతి లేదన్నారు.

బెంగళూరులో అదృశ్యమై..
హైదరాబాద్‌లో ప్రత్యక్షం

సుల్తాన్‌బజార్, జనవరి 24: పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయని భయపడ్డ 11 ఏండ్ల బాలుడు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఆ బాలుడు నాంపల్లి మెట్రో రైల్వే స్టేషన్‌లో తచ్చాడుతుండగా మెట్రో అధికారులు గమనించి నాంపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాలుడిని చేరదీసి, పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలను సేకరించారు. ఇన్‌స్పెక్టర్ అభిలాష్ కథనం ప్రకారం.. బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతానికి చెందిన సుఖేష్ అరయ్ కుమారుడు పరిణవ్ అరయ్ (11) ఆరో తరగతి చదువుతున్నాడు. మంచి మార్కుల కోసం ట్యూషన్ కూడా వెళ్తున్నాడు. అయినా.. తనకు తక్కువ మార్కులు వస్తాయన్న భయంతో పరిణవ్ అరవ్ ఈ నెల 21న ట్యూషన్ తరగతులు ముగించుకొని బయటికి వచ్చి.. బస్సు ఎక్కి కనిపించకుండా పోయాడు. కేసు దర్యాప్తు చేపట్టిన వైట్‌ఫీల్డ్ పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో 21వ తేదీ సాయంత్రం వరకు బాలుడి కార్యకలాపాలను గుర్తించారు. మంగళవారం రాత్రి బెంగళూరులోని మెజిస్టిక్ రైల్వే స్టేషన్‌లో బాలుడిని చివరిగా గుర్తించారు. అక్కడి నుంచి బాలుడు చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే రైలులో హైదరాబాద్‌కు చేరుకున్నాడు. బుధవారం ఉదయం బాలుడు నాంపల్లి మెట్రో స్టేషన్‌లో తచ్చాడుతుండగా బెంగళూరు వాసి గుర్తించి మెట్రో అధికారులకు సమాచారమిచ్చాడు. వారు నాంపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. బాలుడిని చేరదీసిన నాంపల్లి పోలీసులు..తల్లిదండ్రులకు, వైట్‌ఫీల్డ్ పోలీసులకు సమాచారమిచ్చారు. నగరంలోనే ఉంటున్న బాలుడి మామ అలహరి మల్లికార్జున్ నాయుడుకు బాలుడిని అప్పగించారు.

బాలుడిని కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్ అభిలాష్

18 మంది ఎస్ఐలకు పోస్టింగ్‌లు

జూబ్లీహిల్స్, జనవరి 24: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బుధవారం సబ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీలతో పాటు పోస్టింగులు కల్పించారు. ఈ మేరకు 18 మంది ఎస్ఐలకు పోస్టింగ్ ఆర్డర్లు ఇస్తూ సైబరాబాద్ పోలీస కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

TOURS & TRAVELS

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర॥: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమర్‌నాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

COMM.FLAT FOR SALE

★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070. NT-319153

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం॥లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★ప్రముఖ పేరుగాంచిన రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ కొరకు పని చేయడానికి స్త్రీ, పురుషులు కావలెను. సంప్రదించండి: 9515360047. NT-319812

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

CHANGE OF NAME

★I, DHARMA RAM CHOUDHARY, S/o. Late Jassa Ram Ji, Aged about 49 years, Occ: Business, R/o. H.No. 7-1-302/45/4/3/D, B.K.Guda, Sanathnagar, Hyderabad do hereby state that My Original Name was "DHARMA RAM JI KAGH" and Subsequently My Name was Changed as "DHARMA RAM CHOUDHARY". Hence, herein after My Name may be read as "DHARMA RAM CHOUDHARY" instead of "DHARMA RAM JI KAGH". My Name is mentioned in Aadhar, Pan Card and Bank Account SBI, SR Nagar, as "DHARMA RAM CHOUDHARY". Hence, this information. NT-311062

LOST

★I, RAKESH REDDY MARAMREDDY, S/o. M.Ramesh Reddy, R/o. D.No. 3-44, Ravindra Nagar, Habsiguda. I Lost My Original Sale Deed No. 2925/2000, SRO Ghatkesar. If found, Ph: 9030077944. NT-96304

★I, Dr. S R SRIVATSA, S/o. S G Appa Rao, R/o. Plot No. 94, 10-2-83, Road No. 3, West Maredpally, Secunderabad-26. On 18/01/2024, I Lost My Original Sale Deed vide Doct.No. 4691/1968, Dt. 11/11/1968, which is related to Plot No. 361 & 362, admeasuring 1000 Sq.yds. in S.No. 128, 129, 135 to 138 in Chengicherla (V), Medipally (M), M-M District, Registered at SRO Hyderabad-East, while I was returning to My Residence from Jubilee Bus Stand in Marredpally. If anyone found, please handover the same to me. If anybody misuse, they will be punished as per law. Dr. S R SRIVATSA, Cont: +919515750819. NT-96309

★I, CHEELI VENKAT RAO, S/o. Late Sri Musalaiah, R/o. Plot No. 2, Country Homes Layout, Upperpally Village, Shamirpet Mandal, Medchal (Malkajgiri) District-500 078. Lost Passport vide No. VSPW01998493 under the limits of Shamirpet Mandal. If anyone found, Contact: 9393318194. NT-319347

★I, ALURI VENKATA LAKSHMI, W/o. Late Aluri Narayana Rao, R/o. I-904, Aparna Cyberlife, Nallagandla, Serilingampalli, R.R. Dist., Hyderabad-500 019. Lost My Passport No. M0426093 and Greencard near Chandanagar area on 20/01/2024. If anyone finds, pls. Cont: 9177880498. NT-319197

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

సికింద్రాబాద్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గోదాంలో దగ్ధమైన కాగితాలు, వస్తు సామగ్రి

పుస్తక ముద్రణాలయంలో
భారీ అగ్నిప్రమాదం

ఖైరతాబాద్, జనవరి 24 : ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ముద్రణాలయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపక శాఖ సకాలంలో స్పందించి ఫైరింజన్ల ద్వారా మంటలను ఆర్పివేసింది. బుధవారం తెల్లవారుజామున వేస్ట్ పేపర్, నిరుపయోగంగా పడివున్న మిషన్లు భద్రపర్చిన గోదాములో ఒక్కసారిగా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఆ వెంటనే మంటలు దావానంలా వ్యాపించడంతో మిషన్లు, కాగితాలు దగ్ధమయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు., అగ్నిమాపక శాఖకు సంబంధించిన రెండు ఫైరింజన్లను రప్పించారు. సుమారు రెండు గంటల పాటు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఇన్‌స్పెక్టర్ బాలగోపాల్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఘటనా స్థలాన్ని తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల నాగేశ్, సీఐటీయూ నాయకులు ఈశ్వర్ బాబు తదితరులు పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రక్తహీనతపై పోరాటానికి ముక్త్ భారత్

జూబ్లీహిల్స్, జనవరి 24 : విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉంటే నీరసంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపలేరని.. ఇలాంటి విద్యార్థుల కోసం 'రక్తహీనత ముక్త్ భారత్ ' కార్యక్రమం చేపడుతున్నామని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం చేపడుతున్న కార్యక్రమాన్ని శివరాంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మార్చి 11 వరకు 47 రోజుల పాటు 'రక్తహీనత ముక్త్ భారత్ ' కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

ఘనంగా నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలు

జూబ్లీహిల్స్, జనవరి 24: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో షీ టీమ్స్ ఆధ్వర్యంలో బాలికల విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగర మహిళా భద్రత విభాగం జాయింట్ సీపీ (క్రైమ్స్, సిట్) సంయుక్తాధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కవిత మాట్లాడుతూ.. బాలికలకు విద్య, భద్రత కల్పించడంతో పాటు యువతులకు, మహిళలకు సాధికారత కల్పించడంలో షీ టీమ్స్ పాత్ర కీలకమని.. ఈ దిశగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు అడుగు ముందుకేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ బృందాలతో పాటు ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీ

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నల్ల శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ సమావేశం

పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గురువారం సమావేశం ఏర్పాటు చే సింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 7 గంటల వరకు స్టేడియం పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ తెలిపారు. బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంపు వద్ద నాంపల్లి వైపు మళ్లిస్తారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ పెట్రోల్ పంపు వైపు వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను బీజేఆర్ విగ్రహం నుంచి ఎస్‌బీహెచ్ అబిడ్స్ వైపు మళ్లిస్తారు. సుజాత స్కూల్ లేన్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ భవనం వైపు అనుమతి లేదు. ఈ వాహనాలను స్కూల్ జంక్షన్ వద్ద నాంపల్లి వైపు మళ్లిస్తారు. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ఉండే ట్రాఫిక్ జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశాలున్నాయని పోలీసులు తెలిపారు.

ఇతరుల వాట్సాప్ ఓటీపీలతో.. వివాహితకు మెసేజ్‌లు.. సైబర్ చీటర్ అరెస్టు

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): తన తల్లిదండ్రులతో మాట్లాడాలంటూ సాధారణ ప్రజలను నమ్మించి.. వారి వాట్సాప్ నంబర్లకు సంబంధించిన ఓటీపీలు సేకరిస్తూ, కొత్త కొత్త నంబర్లతో ఒక వివాహిత మహిళను వేధిస్తున్న సైబర్ నేరగాడిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వరంగల్‌కు చెందిన తోట పవన్ ప్రైవేట్ ఉద్యోగి. 2013లో బాధితురాలు తన కొడుకును స్కూల్ వద్ద దింపడం.. తిరిగి స్కూల్ నుంచి తీసుకురావడానికి వెళ్లిన సమయంలో నిందితుడికి పరిచయమయ్యింది. ఈ పరిచయాన్ని అవకాశంగా చేసుకొని ఆమెతో మాట్లాడుతూ ప్రేమిస్తున్నానంటూ చెప్పాడు. దీనికి ఆమె నిరాకరించడంతో తన ప్రేమను అంగీకరించాలంటూ వెంటపడ్డాడు. ఆమె తిరస్కరించింది. దీంతో కొత్త కొత్త ఫోన్ నంబర్లు తీసుకొని ఆమెను వాయిస్ మెసేజ్‌లలో అభస్య పద జాలంతో బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

ఇందుకు సాధారణ ప్రజల వద్ద నుంచి కొత్త కొత్త ఫోన్ నంబర్లు సేకరిస్తున్నాడు. రోజుకో నంబర్‌తో ఆమె వాట్సాప్‌కు వాయిస్ మెసేజ్‌లు పంపించడంతో పాటు బెదిరింపులకు దిగుతున్నాడు. దీంతో బాధితురాలు రాచకొండ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలిచ్చిన ఆయా ఫోన్ నంబర్ల ఆధారంగా నిందితుడు తోట పవన్‌ను అరెస్ట్ చేశారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

దుండిగల్, జనవరి 24: వేగంగా దూసుకొచ్చిన లారీ అదుపుతప్పి ఓ వ్యక్తి పైనుంచి వెళ్లింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అన్నారం గ్రామ పరిధిలోని కేసీఆర్ నగర్‌కు చెందిన శ్రీకాంత్ (33) కూలీ.రోజువారీ మాదిరి గానే బుధవారం కూడా గాగిళ్లాపూర్ కూలీ అడ్డాకు చేరుకున్న శ్రీకాంత్.. పని దొరకకపోవడంతో పక్కనే ఉన్న కల్లు కాంపౌండ్‌కు వెళ్లి కల్లు తాగాడు. మరికొంత కల్లు కొనుగోలు చేశాడు. ఆ కల్లు తాగేందుకు ధర్మకాంట పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశానికి మట్టి రోడ్డులో వెళుతున్నాడు. ఇదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని లారీ అతడిని ఢీ కొట్టింది. శ్రీకాంత్ అక్కడికక్కడే మరణించాడు.

వేగంగా ద్విచక్రవాహనం దూసుకొచ్చి..

కీసర, జనవరి 24: కీసరగుట్ట పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నాగారం పరిధిలోని సత్యనారాయణ కాలనీకి చెందిన అబ్దుల్ సత్తార్ బుధవారం మధ్యాహ్నం కీసరగుట్ట పరిధిలో వెళ్తుండగా.. అతివేగంగా దూసుకొచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

రోడ్డు దాటుతున్న మహిళను..

దుండిగల్, జనవరి 24: రోడ్డు దాటుతున్న ఓ మహిళను వేగంగా దూసుకొచ్చిన కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటన బుధవారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. డీ. పోచంపల్లి పరిధిలోని సాయిపూజాకాలనీ నివాసి మాలతీ రామకృష్ణ, ఆండాలు(50) దంపతులు. వీరిద్దరూ కూలీలు. ఆండాలు బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్‌కు వెళ్లి.. మధ్యాహ్నం తిరిగి వస్తూ.. గండిమైసమ్మలోని బావర్చి హోటల్ ఎదురుగా ఆటో దిగింది. అనంతరం రోడ్డు దాటుతుండగా బహదూర్‌పల్లి వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన కంటైనర్ లారీ ఆమెను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆండాలు తీవ్రంగా గాయపడగా.. పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ కొద్ది సేపటికే మరణించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

పని ముగించుకొని..

మేడ్చల్, జనవరి 24 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మరణించాడు. మేడ్చల్ పోలీసుల కథనం ప్రకారం..బండతిమ్మాపూర్ గ్రామానికి చెందిన రాజ్‌పేట శ్రీనాథ్ (31), అదే గ్రామానికి చెందిన గుండ్ల యాదగిరితో కలిసి బైక్‌పై బుధవారం ఉదయం మేడ్చల్‌కు పనిపై వచ్చారు. పని పూర్తి చేసుకొని తిరిగి ప్రయాణమయ్యారు. మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తుండగా ఐడీబీఐ బ్యాంకు వద్ద వెనుక నుంచి వచ్చిన లారీ వీరి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెనుక కూర్చొని ఉన్న శ్రీనాథ్ కింద పడిపోయాడు. అతడి పైనుంచి లారీ వెనుక చక్రాలు వెళ్లాయి. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

రౌడీషీటర్ హత్యకు కుట్ర..

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): ఒక రౌడీషీటర్‌ను హత్య చేసేందుకు మరో రౌడీషీటర్ గ్యాంగ్ పన్నిన కుట్రను సౌత్‌జోన్ పోలీసులు భగ్నం చేశారు. సౌత్‌జోన్ డీసీపీ సాయి చైతన్య కథనం ప్రకారం.. కాలాపత్తర్‌కు చెందిన మహ్మద్ అసద్‌పై పలు కేసులు నమోదు కావడంతో పాటు కాలాపత్తర్ ఠాణాలో రౌడీషీట్ నమోదైంది. మహ్మద్ హుస్సేన్ అలియాస్ అష్ఫుపై సస్పెక్ట్ షీట్ నమోదైంది. మహ్మద్ అసద్ కొన్నాళ్లు తన మకాంను నిజామాబాద్‌కు మార్చాడు. అక్కడ కూడా పలు నేరాలు చేసి జైలుకు వెళ్లాడు. తిరిగి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చాడు. కాలాపత్తర్ ఠాణాలో రౌడీషీటర్‌గా ఉన్న మహ్మద్ అశ్వాక్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా అష్ఫు, నిజామాబాద్‌కు చెందిన బావురి అనర్కాలి, ఆమె భర్త జులీఫ్ సింగ్‌తో కలిసి ఒక ముఠా తయారయ్యారు. హత్య చేసేందుకు ఒక తపంచా (కంట్రీ మేడ్ పిస్టోల్), మూడు లైవ్ రౌండ్లు, రెండు కత్తులు కొనుగోలు చేసి, అశ్వక్ హత్యకు కుట్ర చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాలాపత్తర్, సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి ఈ ముఠాలో జుల్ఫిసింగ్ మినహా మిగతా ముగ్గురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మరణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా బుధవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

–జూబ్లీహిల్స్, జనవరి 24